రాజేశ్వరి వుండివుండీ పిచ్చిదానిలా ప్రవర్తిస్తోంది. జుట్టు పీక్కుంటుంది. 'అమ్మా! అబ్బా!' అని బాధగా మూలుగుతుంది. ఒక్కొక్కసారి గట్టిగా విరుచుకుని పడిపోతుంది. మొదట్లో అయితే భర్తా పిల్లలు హడలిపోయి వెంటనే డాక్టర్ దగ్గరికి పరు గెత్తేవారు. వాళ్ల ఫ్యామిలీ డాక్టర్ రాజారావ్ ఇరవై సంవత్సరాలుగా రాజేశ్వరి వంటితత్వం బాగా ఎరిగున్నవాడే అయినప్పటికీ ఇప్పటి ఈ పరిస్థితికి కారణం ఏమిటో ఆయనకీ అంతుపట్టలేదు. పోనీ ఇంటి పరిస్థితిలో ఏదన్నా మార్పు వచ్చిందనడానికి వీలులేకుండా, ఇంటి పరిస్థితులు ఎప్పటిలా మామూలుగానే వున్నాయని, పిల్లలిద్దరూ బాగానే చదువుతున్నారని, అత్తమామలు, ఆడబడుచుల గొడవ ఎప్పుడూ లేదని, భార్యాభర్తల మధ్య గొడవ లేమీ లేవని రాజేశ్వరి భర్త ప్రసాదు మరీ మరీ చెప్పాడు.

మరేమిటో కారణం తేలని రాజారావ్ అన్ని రకాల టెస్టులు చేయించాడు. అయిదు వందల పైగా డబ్బు వదిలిందే తప్ప రాజేశ్వరిలో మార్పేమీ రాలేదు. ఎందులోనూ ఏ విధమైన దోషమూ లేదని రిపోర్టు వచ్చింది. రాజేశ్వరి అత్తింటివాళ్ళు పుట్టింటివాళ్ళు కూడా రాజేశ్వరి ఆరోగ్యం కోసం పూజలు చేయించారు. జపాలు జరిగాయి. రక్ష రేకులతో రాజేశ్వరి మెడ నిండిపోయిందే కానీ ఆరోగ్యంలో ఏ మార్పు రాలేదు. చివరికి ప్రసాదు భార్యని సైకియాట్రిస్టు దగ్గరికి తీసుకుని వెళ్లాడు. అక్కడ జరిగిన పది రోజుల ట్రీట్‌మెంట్‌లో రాజేశ్వరికి వచ్చిన ఫిట్స్‌కి కారణం మాత్రం తెలుసుకోగలిగారు.

మూడు నెలల క్రిందటే లోన్ తీసుకుని పట్నం నడిబొడ్డున ఒక ఫ్లాట్ కొనుక్కుని అందు లోకి

# గోడు

మారారు రాజేశ్వరీ వాళ్ళు. ఉదయం పూట రాజేశ్వరి లేవగానే ఆ ఫ్లాట్‌కు మొత్తం నీళ్ల సరఫరా చేసే మోటారు వేస్తారు. అది దడదడలాడుతూ గంటసేపు మ్రోగుతుంది. ఈ లోపు నెపకింట్లో మంచి వెస్ట్రన్ మ్యూజిక్ మూడూళ్లకి వినిపించేంత సౌండ్‌తో పెడతారు. ఇవికాక, ప్రక్క పోర్షన్ వాళ్ల మినపప్పు రుబ్బే గ్రైండర్ గుర్‌గుర్ మంటూ గోల. ఇవన్నీ చాలవన్నట్టు రాజేశ్వరీ వాళ్ల ఇంటికి రెండిళ్ల అవతల పెళ్లిళ్ల సత్రం మైకు రాజేశ్వరీ వాళ్లింటికేసి వుంటుంది. అక్కడ రోజుకొక పెళ్లి. సినిమా పాటలు హోరెత్తిస్తుంటాయి. ఇవన్నీ అయినాక వీథిలో ఆటోలకు, కార్లకు రిపేరు చేస్తారు. ఢంఢం మంటూ రిపేరింగ్, వెల్డింగ్‌తో వీథంతా మ్రోగిపోతుంటుంది. ఇట్లా ఉదయం నుంచి సాయంత్రం దాకా ఏదో ఒక చప్పుడు వినడంతో సలభయ్యో సడిలో పడ్డ రాజేశ్వరి తల నరాలు బల హీనమయ్యాయని, దానిమీద హిస్టీరియా లాగా వస్తోందని, దానికి మందు ప్రశాంతమైన వాతా వరణం దక్కటేనని, ఇంకా ఆ ధ్వనులు వింటూ వుంటే రాజేశ్వరి పిచ్చిదయ్యే ప్రమాదముందని ఆ డాక్టర్ గట్టిగా చెప్పాడు.

అది విన్న ప్రసాదు తెల్లబోయాడు. రాజేశ్వరికి ప్రశాంత వాతావరణమెక్కడ దొరుకుతుంది? ఆమె వైపు వాళ్లందరూ ఢిల్లీ, బొంబాయి, కల కత్తా, హైదరాబాదుల్లో ఇరుకు ఇళ్లలో వుంటున్న వాళ్లే. పల్లెపట్టున ప్రశాంతంగా వున్నవాళ్లు ఎవరూ లేరు. ఏం చెయ్యాలో ప్రసాదుకేం పాలుపోలేదు. ఎవరితో చెప్పుకోవాలి. ఎవరు వింటారీ గోడు?

—టి. ప్రభావతి




నూతన యవ్వనం పొందండి!
సంతానవంతులుకండి!
చర్మవ్యాధుల నుంచి విముక్తులుకండి!

హస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, దాంపత్య సుఖం లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసం, సొరియాసిస్ పొడలు, దురద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, సుఖ సంబంధమైన వ్యాధులు, ఫిస్టులా, మూలశంకలు, స్త్రీల కుసుమ వ్యాధులు, బ్లడ్ ప్రెషర్, పక్షపాతము, మేహపొడలు, సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మ వ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స కలదు.

ప్రతినెల క్యాంపులు: ప్రతి నెల 1, 16 తేదీలలో రాజమండ్రి హోటల్ అశోకాలో, కోటగుమ్మం వద్ద
ప్రతి నెల 2, 17 తేదీలలో కాకినాడ వీనస్ ఎ.సి. లాడ్జి, కల్పన టాకీసు వద్ద
ప్రతి నెల 3, 18 తేదీలలో భీమవరం, షణ్ముఖ లాడ్జిలో
ప్రతి నెల 9వ తేదీలో ఒంగోలు హోటల్ పూర్ణిమ, బస్టాండ్ వద్ద
ప్రతి నెల 25వ తేదీలో ఖమ్మం హోటల్ కిన్నెర ఎ.సి., బస్టాండ్ దగ్గర
ప్రతి క్యాంపులోను ఉదయం గం. 10-00 నుంచి రాత్రి గం. 10-00 వరకు.

పై క్యాంపు తేదీలు మినహా మిగిలిన రోజుల్లో డాక్టరుగారు గుడివాడ క్లినిక్‌లో వుంటారు.

డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కు రోడ్, గుడివాడ 521 301, ఫోన్స్: 2522 & 2540.

SHAH ADS.